## తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా పెంటా గౌడ్



**మనోహరాబాద్, డిసెంబర్ 30. సిరి న్యూస్.** మనోహరాబాద్ మండలం లింగారెడ్డి పేట గ్రామ సర్పంచ్ శివగోని పెంట గౌడ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు జరిగాయన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారని తెలిపారు. ఇప్పటికే మనోహరాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా పెంటపాడు మాట్లాడుతూ తనకు ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి సహకారంతో నాకు ఈ పదవి లభించిందని తెలిపారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులతో గ్రామాల అభివృద్ధి చేయడానికి సర్పంచ్ లను ఏకతాటిపై తెస్తామన్నారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే రాష్ట్రంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అందించే నిధులు త్వరలోనే పంచాయతీలకు అందజేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సకాలంలో నిధులు విడుదల అయ్యేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## దొంగతనాలకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

- **24 గంటల్లోనే దొంగను పట్టుకున్న పోలీసులు**

**కొల్చారం డిసెంబర్ 30 (సిరి న్యూస్)** ఆదివారం రాత్రి దుంపలకుంట వద్ద జరిగిన దొంగతనం కేసులను మంగళవారం కొల్చారం పోలీసులు విజయవంతంగా చేదించారు. ఎస్సై అహ్మద్ మోహియోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం మండలం దుంపల కుంట కు చెందిన సంపంగి శివకుమార్ చిన్నచిన్న కూలి పనులు చేసుకుంటు జీవిస్తున్నాడు .ఈ క్రమంలో చిన్నప్పటినుండి మద్యంచెడు వ్యసనాలకు బానిసై, గతంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి కేసులు నమోదై, సుమారు ఐదు నెలల క్రితం జైలు నుండి విడుదలైనాడు. అలవాటు ప్రకారం ఆదివారం రాత్రి 12:00 గంటలకు, మద్యం సేవించిన అనంతరం, తన ఇంటి నుండి ఒక గడ్డపార తీసుకొని దుంపలకుంట ఎక్స్ రోడ్ వద్ద నాలుగు షాపుల తాళాలు పగులగొట్టి నగదును దొంగలించాడు. కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు 24 గంటల్లో నిందితుడిని గుర్తించారు. మంగళవారం ఉదయం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని, పంచుల సమక్షంలో అతని వద్ద నుండి రూ.18,500నగదు దొంగతనానికి ఉపయోగించిన గడ్డపారను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని న్యాయస్థానానికి హాజరు పరచి రిమాండ్కు తరలించామని, తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

## కూచారంలో అక్రమ మట్టిదందా...

- అధికార పార్టీ బడా నాయకుల పేర్లు చెబుతూ మట్టి రవాణా...
- ఫిట్ నెస్ లేని టిప్పర్ల ద్వారా మట్టి రవాణా...
- రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి...





**మనోహరాబాద్, డిసెంబర్ 30. సిరి న్యూస్.** మండలంలోని కూచారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను కొల్ల గొడుతూ అక్రమంగా మట్టిదందా జోరుగా సాగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన బడ నాయకుల పేర్లు చెబుతూ కొందరు అక్రమార్కులు యదేచ్చగా మట్టి దందా కొనసాగిస్తున్నారు. దీంతో అధికారులు సైతం వారి జోలికి పోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇకపోతే రవాణా శాఖకు లక్షలాది రూపాయల చాలన్లు ఎగవేస్తూ అక్రమార్కులు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ లేని టిప్పర్ల ద్వారా ఈ అక్రమ రవాణా కొనసాగుతుంది. రవాణా శాఖ అధికారులు మట్టి రవాణా చేసే టిప్పర్లను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. ఇకపోతే టిప్పర్లు నడిపించే కొంతమంది డ్రైవర్లు మద్యం సేవించి అతి వేగంగా రోడ్డుపై నడిపిస్తున్నారని పలువురు వాహనదారులు వాపోతున్నారు. కూచారం నుండి కొండాపూర్ పారిశ్రామిక వాడతోపాటు మేడ్చల్ ప్రాంతానికి అధికంగా మట్టి రవాణా సాగుతుంది. ఇది గమనించిన రెవెన్యూ అధికారులు గత సోమవారం కూచారం పారిశ్రామిక వాడలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక టిప్పర్ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కూ అప్పగించారు. అధికారుల అనుమతులు లేకుండా ఇస్తానుసారంగా మట్టి రవాణా చేస్తూ లక్షలు గడుస్తున్నారు. తక్షణమే జిల్లాస్థాయి అధికారులు ఈ అక్రమ దందాపై నిఘా వేయాలని పలువురు కోరుతున్నారు.

## యువ సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి



**నర్సాపూర్ డిసెంబర్ 30 (సిరి న్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికలలో వెల్దుర్తి మండలం మన్నెవారి జలాల్ పూర్ గ్రామ సర్పంచ్ గా రంగి కృష్ణ ముదిరాజ్ గెలిచిన సందర్భంగా తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి నర్సాపూర్ పట్టణం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్నె వారి జలాల్ పూర్ సర్పంచ్ గా యువకుడు,సమాజ సేవా గుణం కలిగిన రంగి కృష్ణను గెలిపించిన గ్రామ ప్రజలకు. అభినందనలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, కవి, రచయిత వలందాస్ వెంకటేష్ గౌడ్, రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్ర శేఖర్, శెట్టి పల్లి గ్రామ సర్పంచ్ పడిగే శేఖర్,ఎల్కపల్లి సర్పంచ్ శివలింగం, వలందాస్ వర్షిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ లకు వెళ్లకుండా.. ఫోన్ యాప్ తో యూరియా బుకింగ్

- దీంతో పంట వివరాలు సైతం నమోదు.
- అందుబాటులోకి యూరియా యాప్,
- మొబైల్ యాప్ పై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడిఏ రాజ్ నారాయణ



**నిజాంపేట, డిసెంబరు 30(సిరి న్యూస్):** రైతులు ఫర్టిలైజర్ షాపుల వద్దకు వెళ్లకుండానే ఏ ఫోన్ నుంచి అయినా యూరియా బుక్ చేసుకోవడానికి ప్రత్యేకంగా యాప్ ను రూపొందించారని ఏడిఏ రాజ్ నారాయణ పేర్కొన్నారు. మండల పరిధి లోని నస్కల్ గ్రామ రైతు వేదికల్లో యూరియా ఆప్ గురించి రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు రైతులు తమ ఫోన్ ద్వారా యూరియా బస్తాలను బుక్ చేసుకుని విలువైన సమయంతో పాటు పనులను చేసుకునే వీలవుతుంది. అలాగే అందుబాటులో ఉన్న షాపుల్లో యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా యాప్ ద్వారా ఓటిపి విధానం ప్రవేశపెట్టడం జరిగిందని, రైతు వేయబోయే పంట వివరాలు ఇందులో నమోదు అవుతాయని రైతులకు సూచించారు. ఏఓ సోమలింగా రెడ్డి, ఏఈఓ శ్రీలత, శ్రీనివాస్ ఉన్నారు.